## 63. వర్షం పడాలని కోరుతూ చేయు దుఆలు

١٦٩– «اللَّهُمَّ أَسْقِنَا غَيْثًا مُغِيثًا مَرِيئًا مَرِيعًا، نَافِعًا غَيْرَ ضَارٍّ، عَاجِلاً غَيْرَ آجِلٍ».

**169. అల్లాహుమ్మస్ ఖినా గైసమ్ ముగీసన్ మరీఅన్ మరీఅన్, నాఫిఅన్ గైర దార్రిన్ ఆజిలన్ గైర ఆజిలిన్.**[2]

ఓ అల్లాహ్! మాకు ఆహ్లాదకరమయిన, లాభాన్నిచ్చే, నష్టంలేని, పచ్చని చక్కటి పైర్లను పండించే వర్షాన్ని తొందరగా, ఆలస్యం కాకుండా కురిపించు. (అబూదావూద్).

١٧٠– «اللَّهُمَّ أَغِثْنَا، اللَّهُمَّ أَغِثْنَا، اللَّهُمَّ أَغِثْنَا».

**170. అల్లాహుమ్మ అగిస్నా, అల్లాహుమ్మ అగిస్నా, అల్లాహుమ్మ అగిస్నా.**[3]

ఓ అల్లాహ్ మాకై వర్షాన్ని కురిపించు, ఓ అల్లాహ్ మాకై వర్షాన్ని కురిపించు, ఓ అల్లాహ్ మాకై వర్షాన్ని కురిపించు. (బుఖారీ, ముస్లిం).

---

2. అబుదావూద్ 1/303 మరియు అల్బానీ సహీహ్ అబుదావూద్ 1/216లో సహీహ్ అన్నారు.
3. అల్ బుఖారీ 1/224 మరియు ముస్లిం 2/613.

١٧١- «اللَّهُمَّ اسْقِ عِبَادَكَ، وَبَهَائِمَكَ، وَانْشُرْ رَحْمَتَكَ، وَأَحْيِ بَلَدَكَ الْمَيِّتَ».

**171. అల్లాహుమ్మస్ ఖి ఇబాదక వ బహాయిమక, వన్ షుర్ రహ్మతక వ అహ్‌యీ బలదకల్ మయ్యిత.**[1]

ఓ అల్లాహ్ నీ దాసులకు నీ జంతువులకు నీళ్ళు త్రాపించు, నీ కారుణ్యాన్ని విస్తరింపజేయి, మరణించిన నీ ఊరిని బ్రతికించు. (అబూదావూద్)

1. అబుదావూద్ 1/305 మరియు అల్బానీ సహీహ్ అబుదావూద్ 1/218 లో హసన్ అన్నారు.